## వనికుంట గ్రామానికి చెందిన సాక్షి రిపోర్టర్ ఆత్మహత్యా ప్రయత్నం

వినుకొండ టౌన్ నవంబర్ 21 . ఈపూరు మండలం వనికుంట గ్రామానికి చెందిన సాక్షి రిపోర్టర్ సాక్షి శర్మ ఆర్థిక ఒత్తిడి తట్టుకోలేక పిల్లలను పాఠశాలకు అని తీసుకెళ్లి ముప్పాళ్ళ గ్రామ సమీపంలో గల అద్దంకి లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ ముందుగా ఇద్దరు కన్న కూతుర్లను తోసేసి అనంతరం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ప్రమాదంలో ఇరువురు కూతుర్లు కాలవ లో గల్లంతవగా అతన్ని స్థానికులు ప్రమాదం నుండి కాపాడారు.


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 22-11-2024 సంపుటి : 06 సంచిక : 54 పేజీలు : 8 వెల : రూ 3-00


# మరో వివాదంలో ఆదానీ గ్రూపు



న్యూయార్క్,నవంబర్21 ఆదానీ గ్రూపు మరో వివాదంలో ఇరుక్కుంది. అదికూడా లంచం కేసు కావడం విశేషం. భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ చైర్మన్ గౌతమ్ అదానీపై లంచం కేసు నమోద య్యింది.

### లంచం ఇవ్వచూపారని అమెరికాలో కేసు
### ఆరోపణలను తోసిపుచ్చిన ఆదానీ గ్రూపు
### భారీగా పడిపోయిన ఆదానీ గ్రూప్ షేర్లు

ఈ మేరకు అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. ఈ కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. దీంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.అదానీ, దాని అనుబంధ సంస్థలు 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అనంతరం అమెరికా, అంతర్జాతీయ మదుపర్లకు తప్పుడు సమాచారం తెలియజేసి నిధులు సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా.. ఆ కంపెనీ రుణ దాతలు, పెట్టుబడిదారుల నుంచి 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని ఆరోపిస్తూ న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. ఇదే సమయంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకు పైగా సమీకరించిందని అందులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే అంశాన్ని పరిశీలిస్తున్నా మని పేర్కొంది. సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూపు రూ.2,100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిందన్న ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అదానీ గ్రూపు స్టాక్స్ భారీగా పడ్డాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారం రేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అదానీ గ్రూపుపై పెద్దఎత్తున ఆరోపణలు రావడంపై ఆ గ్రూపు స్పందించింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూపు ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామన్నారు. చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.

## ఏపీ అసెంబ్లీ పీఏసీ చైర్మన్‌గా వైసీపీ నాయకుడు పెద్దిరెడ్డి నామినేషన్




అమరావతి నవంబర్21 : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పీఏసీ చైర్మన్‌గా మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తరుపున వైసీపీ ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్ బలపరిచారు. పీఏసీ కమిటీలో మొత్తం 12 మంది సభ్యులకు గాను 9 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉంటారు. అయితే అన్ని స్థానాలకు కూటమి నుంచి 12 మంది నామినేషన్లు వేయడం గమన్హారం.అంతకు ముందు నామినేషన్‌కు వేయడానికి వచ్చిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ అధికారులు రెండు గంటలపాటు ఎదురుచూసేలా చేశారని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్ దాఖలు గడువు మధ్యాహ్నం 1 గంటతోనే ముగియాల్సి ఉండగా వైసీపీ నాయకులు ఉదయం 11 గంటలకే అసెంబ్లీ కార్యదర్శి ఛాంబర్ వద్దకు చేరుకున్నారు.అప్పటికే అక్కడ అధికారులు లేకపోవడంతో రెండు గంటల పాటు అధికారుల రాకకు ఎదురుచూసి మండలిలో వైసీపీ నాయకుడు బొత్సకు ఫిర్యాదు చేశారు. అధికారులపై బొత్స మండిపడడంతో అధికారులు ఛాంబర్‌కు చేరుకుని నామినేషన్‌ను స్వీకరించారు.

## పోలవరం ఎత్తు తగ్గింపుపై పార్లమెంట్‌లో ఆందోళన చేపడుతాం : వైసీపీ ఎంపీలు



అమరావతి :నవంబర్21 ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడికి ఉన్న పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించే ఆలోచనలో కేంద్రం ఉందని వైసీపీ పార్లమెంటరీ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో అధ్యక్షుడు వైఎస్ జగన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశంలో అనుసరించాల్సిన అంశాలపై ఎంపీలకు జగన్ దిశానిర్దేశం చేశారు.అనంతరం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ మీడియాకు వివరించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్ల నుంచి 41.5 మీటర్ల ఎత్తుకు కేంద్రం తగ్గిస్తుందన్న వార్తల మేరకు వైసీపీ ఎంపీలంతా పార్లమెంట్‌లో ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు.దీంతో పాటుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను , ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్టు నిధులను కూడా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్ అండ్ ఆర్‌లో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందజేత విషయంలో ఆందోళన నెలకొని ఉందని అన్నారు.

## భారత, అమెరికా చట్టాలను గౌతం అదానీ ఉల్లంఘించారు : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: అదానీ గ్రూపు సంస్థ ఓనర్ గౌతం అదానీపై అమెరికా కోర్టులో నేరాభియోగాలు నమోదు అయ్యాయి. న్యూయార్క్ జడ్జి తన ఆదేశాల్లో అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీస్పందించారు. గౌతం అదానీ.. భారతీయ, అమెరికా చట్టాలను ఉల్లంఘించినట్లు స్పష్టం అవుతున్నదని రాహుల్ ఆరోపించారు. మోదీ, అదానీ కలిసి ఉంటే, ఆ ఇద్దరూ ఇండియాలో క్షేమంగా ఉంటారని రాహుల్ పేర్కొన్నారు. అదానీని తక్షణమే అరెస్టు చేయాలన్నారు. మదహాబి పురి బుచ్‌ను ఈ కేసులో విచారించాలన్నారు.ప్రతిపక్ష నేతగా ఈ అంశాన్ని.. లోక్‌సభలో లేవనెత్తుతాని రాహుల్ చెప్పారు. అదానీ నేరాలపై జేపీసీ విచారణ జరిపించాలన్న డిమాండ్ కొనసాగుతుందన్నారు. భారత సర్కారు గౌతం అదానీకి రక్షణగా నిలుస్తోందని, ఆయన్ను అరెస్టు చేయడం కానీ విచారణ చేయడం కానీ జరగదని గ్యారెంటీ ఇస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. గౌతం అదానీ ఎందుకు ఈ దేశంలో స్వేచ్ఛగా విహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రెండు వేల కోట్ల స్కామ్‌తో పాటు ఇతర కుంభకోణాల్లో ఆయన పాత్ర ఉన్నట్లు తెలిసినా ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని రాహుల్ గాంధీ అడిగారు. దేశంలోని ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తున్నారని, కానీ అదానీ మాత్రం పరారీ అవుతున్నట్లు ఆరోపించారు. ఈ అంశాన్ని ఎన్నాళ్ల నుంచో ప్రశ్నిస్తున్నామని, కానీ గౌతం అదానీని ప్రధాని మోదీ రక్షిస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. ఈ స్కామ్‌లో ప్రధాని మోదీ పాత్ర ఉన్నట్లు కూడా ఆరోపించారు. గౌతం అదానీ ప్రయత్నించినట్లు నేరాభియోగం నమోదైంది. ఆ కేసులో అమెరికా కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది.

# బాల్య వివాహాలు చేస్తే కేసులు నమోదు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21-కిశోరి వికాస కార్యక్రమం కింద బాలికల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి ఉన్నత స్థాయి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని కోపరేటివ్ ఫంక్షన్ హాల్ లో కిషోరి వికాస కార్యక్రమం కింద క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి ఇచ్చే జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్త్రీశిశు సంక్షేమ శాఖ పీడి లీలావతి, డిఎల్డిఓ శివ నాగిరెడ్డి, డివిఈఓ సునీత, స్త్రీ శిశు సంక్షేమ అధికారులు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, వైద్య సిబ్బంది తదితరులు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కిషోరి బాలికలకు సరైన విజ్ఞానాన్ని అందించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే గురుతర బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమం, వైద్య సిబ్బంది, పంచాయతీ, సచివాలయ వ్యవస్థ తదితర పెద్ద యంత్రాంగం ఉండి బాల్య వివాహాలు నిరోధించడంలో వెనకబడి ఉన్నామన్నారు. బాల్య వివాహాల నియంత్రణలో రాష్ట్రంలో నంద్యాల జిల్లాను రెడ్ మార్క్




చూపించడం బాధాకరమన్నారు. గత నాలుగు నెలల్లో ఒక్క బాల్య వివాహం జరుగుతున్నట్లు క్షేత్రస్థాయి సిబ్బంది నుండి ఎలాంటి సమాచారం లేదని... కలెక్టర్ దృష్టికి వచ్చిన సమాచారంతోనే సిబ్బందిని అప్రమత్తం చేసి బాల వివాహాలను నిరోధించగలిగామంటే సిబ్బంది పనితీరు అర్థమవుతోందన్నారు. పనితీరు మెరుగుపరుచుకుని చిత్తశుద్ధితో విధులు నిర్వహించే పరిస్థితికి రావాలన్నారు. బాల్య వివాహాలు చేయొద్దని ఎంత కౌన్సిలింగ్ ఇచ్చినా వినే పరిస్థితిలో లేని తల్లిదండ్రులు, అత్తమామలపై కేసులు నమోదు చేయడంతో పాటు లక్ష రూపాయల అపరాధ రుసుము విధించే విషయాన్ని ఇదే వేదిక నుంచి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కలెక్టర్ ఆవేదనతో స్పష్టం చేశారు.అనంతరం కిషోర బాలల పరిరక్షణపై ముద్రించిన పుస్తకాన్ని, గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు.

# సంక్రాంతి లోపు సీసీ రోడ్ల పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21-పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసి ప్రారంభించిన సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి 35 సంవత్సరాల పాటు మన్నికగా ఉండేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసి రోడ్ల నిర్మాణ పనుల ప్రగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఈఈలు నాగరాజు, రఘురామిరెడ్డి, డిఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే నేపథ్యంలో ప్రారంభించిన సిసి . అన్ని నియోజకవర్గాల్లో కలిపి వచ్చే వారానికి 250 సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. జిల్లాలో 1023 సీసీ రోడ్ల నిర్మాణాలకు గాను 842 గ్రౌండింగ్ కాగా 132 పూర్తి చేశామని వచ్చే వారానికి ప్రగతి కనపడాలన్నారు. సంక్రాంతి పండుగలోపు సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తి కావాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు పనుల్లో వేగం పెంచాలన్నారు. చేపట్టిన నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో చక్కగా కనబడుతున్నాయని మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# సంపాదకీయం

గురువారం 21-11-2024

## చిన్నారులకు గుండెపోట్లు ఎందుకు,,

గుండెపోటు గతంలో వృద్ధుల వ్యాధిగా పరిగణించేవారు. కానీ ఇప్పుడు 10 ఏళ్ల లోపు పిల్లలు హఠాత్తుగా చనిపోతున్నారు. 20 నుంచి 40 ఏళ్ల యువకులు కూడా గుండె పోటు బారిన పడుతున్నారు. ప్రతి ఐదుగురు రోగులలో ఒకరు 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు ఉండటం గమనార్హం. గుండెకు శత్రువులు.. రక్తపోటు, మధుమేహం. కానీ, ఇటీవలి కాలంలో ఈ రెండు సమస్యలూ లేకపోయినా గుండెపోటు బారినపడుతున్నారు చాలామంది. దీనికి ప్రధాన కారణం మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం, వ్యాయామం లేకపోవడం. గత పదేండ్లలో ఆహారపు అలవాట్లు చాలా మారి పోయాయి. తాజా కూరగాయలు, పండ్లు తీసుకొనే అలవాటు తగ్గిపోయింది. డీప్ ఫ్రై చేసిన పదార్థాలు, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ ఆరగించడం ఫ్యాషన్‌గా మారింది. దీనివల్ల బరువు పెరుగుతున్నది. కొలెస్ట్రాల్, షుగర్ స్థాయిలూ హద్దుమీరుతున్నాయి.అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్‌కు ప్రధాన కారణం.. బరువు పెరగడమే. ఒక వ్యక్తి సాధారణ స్థాయి కంటే ఎక్కువ బరువు ఉన్నాడంటే దాన్ని బీపీ, షుగర్‌లకు ప్రారంభ దశగా భావించాలి. ఊబకాయం హఠాత్తుగా రాదు. బరువు క్రమంగానే పెరుగుతుంది. తొలి దశలోనే నియంత్రించడం ఉత్తమం.శారీరక శ్రమ తగ్గిపోయింది. వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల చాలామంది గంటల తరబడి కదలకుండా పనిచేస్తున్నారు. సమయాభావం సాకుతో హెల్త్ చెకప్‌లకు దూరం అవుతున్నారు. దీంతో యువతలో బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోతున్నాయి. అంతిమంగా గుండెపోటుకు దారితీస్తున్నాయి.కొన్నిసార్లు మితిమీరిన కసరత్తూ ఓ కారణం కావచ్చు. యువతరం గుండెచుట్టూ కాపుకాసిన శత్రువులు ఇవే..గుండె పోటు వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. జిమ్‌లో గుండెపోటు రావడం, వంటి వార్తలు వస్తున్నాయి..హైపర్ట్రోఫిక్ కార్డియోమయోపతి అనేది ఒక వైద్య పరిస్థితి. ఇది జన్యుపరమైన వ్యాధి.ఈ స్థితిలో యువత తరచుగా ఆడుతూ, జిమ్ చేస్తూ గుండెపోటుతో మరణిస్తున్నారు. ఇది గుండె కండరాలు గట్టిపడటానికి కారణమయ్యే పరిస్థితి.సాధారణంగా ఇది పేలవమైన జీవనశైలి కారణంగా జరుగుతుంది. గుండె కండరాలు మందంగా ఉండడం వల్ల గుండెకు రక్తాన్ని పంప్ చేయడం కష్టమవుతుంది. గుండె గదుల గోడలు మందంగా, గట్టిపడతాయి. రక్త పరిమాణాన్ని తగ్గిస్తాయి.హైపర్ట్రోఫిక్ కార్డియోమయోపతి పరిస్థితి ఉన్న కొందరిలో లక్షణాలు కనిపించవు. మరికొందరికి వ్యాయామం చేసేటప్పుడు లక్షణాలు కనిపించవచ్చు.కొందరిలో రక్తనాళం అప్పటికే గట్టిగా ఉన్నప్పుడు లక్షణాలు కనిపిస్తాయి. వారికి సాధారణంగా ఛాతీ నొప్పి లేదా శారీరక శ్రమతో అసౌకర్యం ఉంటుంది. గుండె కొట్టుకోవడం అసాధారణంగా మారుతుంది. విపరీతమైన అలసట ఏర్పడుతుంది. వారు స్పృహ కోల్పోయి ఎక్కడయినా పడిపోతారు. కానీ ప్రతిసారీ జన్యు పరంగా మాత్రమే గుండెపోటుకు కారణం కాదు. ఇతర కారణాలు కూడా ఉంటాయి. మధుమేహం ఇప్పుడు ప్రారంభ గుండెపోటుకు ప్రధాన ప్రమాద కారకంగా అభివృద్ధి చెందుతోంది. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీకు గుండె జబ్బులు వచ్చే అవకాశం లేనివారి కంటే 4 రెట్లు ఎక్కువ. అధిక రక్త చక్కెర స్థాయి మీ రక్తనాళాలను దెబ్బతీస్తుందనేది వాస్తవం. క్రమంగా, ధమనులలో కొవ్వు పేరుకుపోయే అవకాశాలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటి ఇతర వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ రోజుల్లో అధిక రక్తపోటు సమస్య వృద్ధుల కంటే యువతలోనే ఎక్కువగా కనిపిస్తోంది. అధిక రక్తపోటు కారణంగా, గుండె కండరాలు మందంగా మారుతాయి , అది సరిగ్గా పనిచేయదు. ఇది రక్తనాళాన్ని కూడా దెబ్బతీస్తుంది , ప్రక్రియలో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు ఆరోగ్యంగా ఉండవచ్చు. కానీ మీ బరువు అవసరమైన దానికంటే ఎక్కువగా ఉంటే, మీరు మీ అన్ని అవయవాలపై ఎక్కువ పని చేయడానికి ఎక్కువ ఒత్తిడి తెస్తున్నారు. ఇందులో మీ హృదయం కూడా ఉంటుంది. మీరు వేగంగా లేదా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినడం అలవాటు చేసుకోవడం వల్ల చాలా మంది లావుగా మారతారు. మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, నూనెలో వేయించిన పదార్థాలు తినడం ద్వారా రక్త నాళాలలో తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ లేదా చెడు కొలెస్ట్రాల్ చేరడం వేగవంతం చేస్తుంది. అందుకే ఫైబర్ అధికంగా ఉండే పండ్లు , కూరగాయలు మీ ప్లేట్‌లో ఎక్కువ భాగం ఉండేలా చూసుకోండి యువకులలో గుండెపోటుకు ప్రధాన ప్రమాద కారకం సిగరెట్. ధూమపానం చేయని వారితో పోలిస్తే రోజుకు ఒక ప్యాక్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం రెట్టింపు అవుతుంది. సిగరెట్ పొగలోని రసాయనాలు రక్తం చిక్కగా , ధమనుల లోపల గడ్డలను ఏర్పరుస్తాయిజిమ్ , వ్యాయామం కూడా బాధ్యత వహిస్తాయి: చాలా మంది ప్రజలు తమ శరీర ఆకృతిని పొందడానికి జిమ్‌కు వెళ్తున్నారని భావిస్తారు, అయితే చాలా మంది జిమ్ ట్రైనర్‌లకు అర్హత లేదని కొట్టిపారేయలేము. వారికి ఆరోగ్య పరిస్థితి, వ్యాయామం గురించి తెలియదు. ప్రతిరోజూ ఎక్కువ జిమ్ చేయమని వారు మీకు సలహా ఇస్తున్నారు, ఇది మీకు సరికాదు.ఇదే కాకుండా, చక్కెర, సంతృప్త కొవ్వు , మీ గుండెకు హాని కలిగించే అనేక ఇతర టాక్సిన్స్ కలిగి ఉన్న అనేక ప్రోటీన్లను తీసుకోవాలని మీకు సలహా ఇస్తారు.ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ పరీక్షను పూర్తి చేయండి కుటుంబ చరిత్రను ఎప్పుడూ విస్మరించవద్దు.

# అంతర రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

### – జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్.




విభారే న్యూస్ నవంబర్ 21 కర్నూలు జిల్లా ప్రతినిధి...21 కేసులలో దొంగలించబడిన మొత్తము విలువ రూ.41 లక్షల,11 వేల, 8 వందల/-ప్రాపర్టీ స్వాధీనం.478.7 గ్రాముల బంగారు ఆభరణాలు (రూ. 33 లక్షల 7 వేల 8 వందల విలువ),నగదు రూ. 8 లక్షల 4 వేల నగదు స్వాధీనం.(వీటి మొత్తం విలువ రూ.41 లక్షల,11 వేల, 8 వందలు) భారీగా ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్న ఆదోని ఒకటవ పట్టణ పోలీసులు 13 మంది అరెస్టు.(అంతర్ రాష్ట్ర,అంతర్ జిల్లా దొంగలు) ప్రాపర్టీ రికవరీలో ప్రతిభ కనబరచిన ఆదోని ఒకటవ పట్టణ సిఐ శ్రీరామ్,ఎస్సై రామస్వామి, పోలీసుసిబ్బందిని అభినందించి, రివార్డులు అందజేసిన జిల్లా ఎస్పీ. కర్నూలు జిల్లాలోని 21 కేసులలో దొంగలించిబడిన సొత్తును ఆదోని ఒకటవ పట్టణ పోలీసులు రికవరీ చేసి 13 మందిని అరెస్టు చేశారని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ గురువారం తెలిపారు.ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు.అక్టోబర్ 5 వ తేదిన ఆదోని సబ్ డివిజన్ లో ప్రాపర్టీ రికవరీ నేరాల పై సమీక్షా సమావేశం నిర్వహించినప్పుడు ప్రాపర్టీ రివకరీ బాగా చేస్తామని చెప్పడం జరిగిందని, చెప్పినట్లే బాగా చేశారన్నారు. గత 6 నెలల నుండి ప్రాపర్టీకేసులు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల లో పెండింగ్ లో ఉన్నందున వాటిని త్వరితగతిన పరిష్కారంచేసి పలు కేసులలో పోయిన సొత్తును రికవరీ చేసి భాధితులకు న్యాయం చేయాలని ఆదేశించామన్నారు. రూ.24 లక్షల విలువ గల బైక్ లను ఇది వరకే రికవరీ చేశారన్నారు.ఈరోజు 41 లక్షల ప్రాపర్టీ రికవరీ చేయడంలో ఆదోని సబ్ డివిజన్ పోలీసులు బాగా పని చేశారన్నారు.ఆదోని డిఎస్పీ సోమన్న,ఆదోని ఒకటవ పట్టణ సిఐ శ్రీరామ్,ఎస్సై రామస్వామి, పోలీసుసిబ్బంది బృందాలుగా ఏర్పడి బాగా పని చేశారన్నారన్నారు.స్ఫూర్తిగా తీసుకొని కర్నూలు జిల్లాలోని మిగతా సబ్ డివిజన్ ల పోలీసులందరూ ప్రాపర్టీ రికవరీలు, మిస్సింగ్ కేసులు, పెండింగ్ కేసులలో మంచి ప్రతిభను చూపాలన్నారు.ప్రాపర్టీ రికవరీలో బాగా పనిచేసిన ఆదోని ఒకటవ పట్టణ పోలీసులకు జిల్లా ఎస్పీ రివార్డులు అందజేశారు.ఆదోని ఒకటవ పట్టణ సిఐ శ్రీరామ్ కి బహుమతి అందజేశారు.ఎస్సై రామస్వామి,హెడ్ కానిస్టేబుల్స్.... సత్తార్ వలి ,హాజీ భాషా, కానిస్టేబుల్స్.... రంగస్వామి,మునిస్వామి, నాగరాజు,మునిచంద్ర, ఏకవీర శేఖర్,హుస్సేన్ భాషా,మధుసుధన, అల్లెన్న,దామోదర్, రామచంద్ర,సుధీర్ కుమార్.హోంగార్డు సింధు, డ్రైవర్ బోజా, ముస్తాక్ భాషా లకు జిల్లా ఎస్పీ నగదు రివార్డులు అందజేశారు. ఆదోని టౌన్,కర్నూలు జిల్లా,నంద్యాల జిల్లా, నెల్లూరు జిల్లా చుట్టుపక్కల జిల్లాలలో 10 రోజుల నుంచి నిఘా ఉంచారు.అంతరాష్ట్ర ముఠా కు సంబంధించిన రెండు ముఠాలను ఆదోని టౌన్ లోని తిమ్మారెడ్డి బస్టాండు ఆత్మకూరు టౌన్ లోని సిద్ధాపురము వద్ద ఉన్న అడవులలో వేరువేరుగా పట్టుకున్నారన్నారు. విచారించి దొంగలించిన సొత్తును స్వాధీనంలోకి తీసుకున్నారు. నిందితుల నేపథ్యం...ఈ అంతర్జాతీయ దొంగలముఠా దేశంలో అన్నిచోట్ల తిరుగుచూ ముఖ్యంగా, కర్నూల్ జిల్లాలో పలు ప్రాంతాలలో దొంగతనాలు చేశారు.ఇవే కాకుండా రద్దీగా ఉండే తిరునాళ్లు, బహిరంగ సభలు జాతరలు,పాదయాత్రలు, దేవుని ఊరేగింపులు, ఉత్సవాలు ,ఎక్కువ జనాభా గూమి గూడే ప్రదేశాలలో బ్యాగ్ లిఫ్టింగ్, పిక్ ప్యాకెటింగ్,అటెన్షన్ డైవర్షన్ దొంగతనాలకు పాల్పడతారన్నారు. కర్నూలు జిల్లాలో మాత్రమే కాకుండా రాష్ట్రం పలు ప్రాంతాలలో ముఖ్య నగరాలలో ,దేశంలోని పలు రాష్ట్రాలలో,ముఖ్య నగరాలైనా అయోధ్య, వారణాసి,కలకత్తా,గోవా, ముంబై, బెంగళూరు, హైదరాబాద్,హరిద్వార్, తిరుపతి,శ్రీశైలం పలు పెద్ద పెద్ద పుణ్య క్షేత్రాలకు వెళ్ళి దొంగతనాలకు పాల్పడుతున్నారు. గతంలో కూడా వీరి పై పలు కేసులు నమోదు అయినావన్నారు. వీరందరిని రిమాండుకు తరలించడమైనది.పరారీ లో ఉన్న ఇద్దర్నీ కూడా త్వరలో అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి,త్వరలో అరెస్టు చేస్తామన్నారు. అరెస్టు కాబడి రిమాండుకు తరలించబడిన ముద్దాయి ల వివరాలు :-అంతర్ రాష్ట్ర దొంగలు...1.సముద్రాల పృథ్వీ రాజ్ (వయస్సు: 31 సం),వా/నీ సముద్రాల డేవిడ్, కప్పరాల తిప్ప, దామవరం,అల్లిమడుగు సంఘం గ్రామం,బోగోలే మండలం,బిట్రగుంట పోలీసుస్టేషన్ ,నెల్లూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.2.దండగల సరోజ,వయస్సు: 37 సం, చి/నీ దండగలకోటయ్య , రెహమత్ నగర్ , ఆత్మకూరు,నంద్యాల జిల్లా.3.మాణిక్యాల విష్ణు,వయస్సు 22 సం,వా/నీ మాణిక్యాల అలియా,రెహమత్ నగర్,ఆత్మకూరు, నంద్యాల జిల్లా.. 4. సముద్రా ఏసుబాబు యేసోబు, వయస్సు: 52 సం,బ/నీ ఏసు రత్నం, అల్లిమడుగు గ్రామం, బిట్రగుంట పోలీసుస్టేషన్ , నెల్లూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.5. సమురాళ్ళ జగదీష్, వయస్సు:31 సంవత్సరాలు వా/నీ సమురాళ్ళ మోహన్ రావు,కప్పరాల తుప్ప, దామవరం,అంబేద్కర్ నగర్,అల్లిమడుగు సంఘం గ్రామం,బోగోలే మండలం,బిట్రగుంట పోలీసుస్టేషన్, నెల్లూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.6. గంజా రాఘవ జోల్లోడుస్ వయస్సు: 13 సం,వా/నీ ఆశీర్వాదం, సిద్ధాపురం గ్రామం, ఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా. ప్రస్తుతం రెహమత్ నగర్, ఆత్మకూరు,నంద్యాల జిల్లా. 7.సముద్రాల డేవిడ్ వయస్సు: 52 సం,వా/నీ సముద్రాల ఏసు రత్నం, అల్లిమడుగు సంఘం, అల్లిమడుగు గ్రామం,బిట్ర గుంట పోలీసుస్టేషన్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 8. రామలక్ష్మి పెట్లల రామ లక్ష్మమ్మ వయస్సు: 42 సం,లి/నీ ఇంటి నెంబరు.9-59(2), సిద్ధాపురం గ్రామం, ఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా. 9. బైరాపురం షేక్ దావూద్ భాషా,వయస్సు: 55 సం, బ/నీ బైరాపురం షేక్ అబ్దుల్ రహిమాన్ ఇ.నెం. 17-74/7/4, కిసాన్ సింగ్ స్ట్రీట్,ఆత్మకూర్ టౌన్, నంద్యాల జిల్లా.అంతర్ రాష్ట్ర దొంగలలో పరారీ లో ఉన్న ముద్దాయిలు :-10. రమణమ్మ చిన్న పాప (28 సం), కప్పెరాలతిప్ప గ్రామం, బింట్రగుంట ,నెల్లూరు జిల్లా.11. గిడ్డన్న గిడ్డి సిద్ధాపురం గ్రామం, ఆత్మకూరు మండలం. అరెస్టు కాబడిన అంతర్ జిల్లా దొంగలు:1. బోయఆకులవీరేష్,వయస్సు: 25 సంవత్సరాలు,తండ్రి పేరు రాజు,లక్ష్మిపేట,ఎమ్మిగనూ టౌన్,కర్నూల్ జిల్లా.2. సయ్యద్మహమ్మద్,వయస్సు: 34 సంవత్సరాలు,తండ్రి పేరు లేట్ బాబుసాహెబ్, క్రాంతినగర్,ఆదోనిటౌన్3. మాలవీరేష్,వయస్సు: 27 సంవత్సరాలు,తండ్రి పేరు లేట్ రంగన్న,గొల్ల గూడూరు గ్రామము,వేములమండలం,కడప జిల్లా.4. బోయవీరేష్, వయస్సు: 25 సంవత్సరాలు,తండ్రిపేరులేట్ నాగరాజు,ఎమ్మిగనూరు టౌన్ ,కర్నూల్ జిల్లా.పైన అరెస్టు కాబడిన ముద్దాయిలు వివిధ సంధర్భాలలో ఆదోని, జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధి లో దొంగతనాలు చేసి ఉన్నందున వారిపై జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్ లలో 21 కేసులు నమోదు కాబడి పెండింగ్ లో ఉన్నవి.పై ముద్దాయిల నుంచి 21 కేసులలో మొత్తము రు.41,11,800/- ప్రాపర్టీ ని స్వాధీనము చేసుకోవడమైనదన్నారు. వాటిలో రూ. 33,07,800/- రూపాయల విలువ గల 478.7 గ్రాముల బంగారు ఆభరణాలు రు. 8,04,000/-నగదు ఉన్నవి.ప్రాపర్టీని కోర్టు అనుమతితో బాధితులకు అప్పచెప్పడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ సోమన్న ,ఆదోని ఒకటవ పట్టణ సిఐ శ్రీరామ్,సిఐలు ప్రసాద్, కేశవరెడ్డి,అబ్దుల్ గౌస్, మన్సురుద్దీన్,శివశంకర్, ఆదోని ఒకటవ పట్టణ ఎస్సై రామస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వంలో చీఫ్ విప్ పదవి అదృష్టంగా భావిస్తున్నా: జీవీ ఆంజనేయులు

వినుకొండ టౌన్ నవంబర్ 21 .కూటమిప్రభుత్వం లో అసెంబ్లీలో చీఫ్ విప్‌గా పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు వినుకొండ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎంతోమంది నాయకులు , ఉన్నతాధికారులు, వివిధ హోదాల్లో స్థిరపడిన ప్రముఖుల కార్ఖానా ఉన్న గుంటూరు జేకేసీ కళా శాల పేరు మరింత పెంచేలా చీఫ్ విప్ హోదాలో సమర్థంగా పనిచేస్తా నని తెలిపారు. బుధవారం గుంటూరు జేకేసీ కళాశాలలో నూతనంగా నిర్మించిన ఆడిటోరియాన్ని డీజీపీ ద్వారకా తిరుమలరావు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జాగర్లమూడి లక్ష్మయ్య చౌదరి పేరుతో ఆడిటోరియాన్ని నిర్మించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జీవీ మాట్లాడుతూ జేకేసీ కళాశాలలో సుమారు రూ.2.50 కోట్లకుపైగా నిధులతో ఇంత చక్కటి ఆడిటోరియం నిర్మించడం అభినందనీయమ న్నారు. జేకేసీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మాదల శ్రీనివాసు, చుక్కపల్లి రమేష్, చంద్రమౌళి విలువైన సమయం వెచ్చించి అద్భుతంగా చేశారని కొనియాడారు. చక్కటి ఆడిటోరియాన్ని భావితరాలకు అందించినందుకు వారిని, విరాళాలు అందించిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. డీజీపీ ద్వారకా తిరుమలరావు జేకేసీ కళాశాల విద్యార్థి కావడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్న జీవీ రాష్ట్రంలో గాడితప్పిన శాంతిభద్రతలను సమర్థంగా నిర్వహిస్తున్నారన్నారు. ద్వారకా తిరుమలరావు సమర్థత, నిజాయతీని చూసే సీఎం చంద్రబాబు ఆయనకు డీజీపీగా బాధ్యతలు అప్పగించారన్నారు. తాను ఒక నిరుపేద రైతు కుటుంబం నుంచి వచ్చి ఈ కళాశాలలో చదువుకుని ప్రభుత్వ చీఫ్ విప్ అయినందుకు సంతోషంగా ఉందన్న జీవి కూటమి ప్రభుత్వం నదుల అనుసంధానంతో పాటు పేదరిక నిర్మూలన, దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనేది సంకల్పం తీసుకున్నారని, ఇలాంటి గొప్ప లక్ష్యాలు ఉన్న ముఖ్యమంత్రి దొరకడం ఈ రాష్ట్రం, ప్రజలు చేసుకున్న అదృష్టమని చెప్పా రు. రాష్ట్రాభివృద్ధిలో జేకేసీ కళాశాల విద్యార్థిగా నా వంతు మంచి పనులు చేస్తానని, ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోకుండా నిజాయతీగా ఉన్న ఎమ్మెల్యేగా, చీఫ్ విప్‌గా ఈ కళాశాల పేరు నిలబెడతానని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా శివశక్తి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. గురువులు అందించిన ఆశీస్సులతోనే తాను ఈ స్థాయికి వచ్చానని, ఈ కళాశాలను ఎప్పటికీ మరిచిపోనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ ఛైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ, చుక్కపల్లి రమేష్, కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21-- గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంను మత్స్యకారుల సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మత్స్య దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా మత్స్యశాఖ జెడి రాఘవరెడ్డి, బేస్త కుల సంఘ సభ్యులు మార్కెట్ ప్రసాద్. గగ్గెర వెంకటరమణయ్య. వైవి వెంకట సుబ్బయ్య . మత్స్యకారుల సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి మాట్లాడుతూ జిల్లాలోని 124 చెరువులు, ఐదు రిజర్వా యర్లలో చేపలు ఉత్పత్తి చేస్తున్నారని మరింత పెంపుదల మెరుగుపరచేందుకు ఉన్నత ప్రమాణాలతో నివేదికలు సమర్పిస్తే నాబార్డుతో అనుసంధానం చేసి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆరోగ్యాన్ని ప్రసాదించే చేపల వంటకాలు స్వీకరించేలా మత్స్యకార సంఘ నాయకులు చర్యలు తీసుకోవా లన్నారు. ప్రస్తుతం జిల్లాలో 45 వేల హెక్టార్లలో 50 వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుందన్నారు. చేపల ప్రాసెసింగ్ చేసే యూనిట్ల స్థాపనకు కృషి చేయాలన్నారు.జిల్లాలో చేపల ఉత్పత్తికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# రోజాకు రియల్ సినిమా..



తిరుపతి, నవంబర్ 21,మాజీమంత్రి ఆర్కే రోజా మరోసారి వార్తల్లోకి ఎక్కారట. ఆమె గతంలో పనిచేసిన పర్యాటక శాఖలోని అవకతవకలు ఒక్కొక్కటిగా బయటకు రావటంతో? ఆ శాఖ ఇమేజ్ దెబ్బతిందనే వార్తలు గుప్పుమంటున్నాయి. 2019లో ఎమ్మెల్యేగా గెలిచాక.. రోజాకు ఏపీఐఐసీ ఛైర్మన్‌గా రెండున్నర సంవత్సరాలు అవకాశాన్ని జగన్ కల్పించారు. అనంతరం రెండున్నర ఏళ్ల తర్వాత మంత్రివర్గాన్ని మార్చిన జగన్.. రోజాకు టూరిజం, క్రీడాశాఖ మంత్రిగా ప్రమోషన్ ఇచ్చారు. ఇంత అవకాశం ఉన్నా.. రోజా.. తన పదవీ కాలంలో అటు నియోజకవర్గానికి గానీ.. ఇటు రాష్ట్రానికి కానీ.. తన శాఖ ద్వారా ప్రగతి చూపలేదనే విమర్శలను మూటగట్టుకున్నారట.మంత్రి హయాంలో మేడమ్.. తిరుమలకు దర్శనానికి రావడం.. బయటకు వచ్చిన తర్వాత చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడటం తప్ప చేసిందేమీ లేదనే వాదనలు.. సొంత పార్టీలోనే వినిపించాయట. తిరుమల కొండపై రాజకీయాలు మాట్లాడితే కేసులు పెట్టాలని ఏకంగా పాలకమండలి సమావేశంలో తీర్మానం పెట్టేంత పరిస్థితి వచ్చిందంటే.. పరిస్థితి అర్థం చేసుకోవచ్చని రాజకీయవర్గాలూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.దీనికి తోడు ఆమె వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ గొల్ల మండపం వద్ద శిలువ ధరించటమే కాకుండా.. దానిని ఆలయం ఎదుట ప్రదర్శించినా కనీసం దీనిని ఖండించలేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు టూరిజంశాఖ మంత్రిగా.. తిరుపతిలోని శ్రీవారి పాదాల చెంత టూరిజం కార్యాలయంలో.. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని వివాదాలకు కేంద్ర బిందువు అయ్యారనే అపవాదనూ మూటగట్టుకున్నారని సొంత పార్టీలోనే చర్చ సాగిందట. దీనికి తోడు ఆమె మంత్రిగా ఉన్న సమయంలో ఏడు కొండల కింద ముంతాజ్ అనే స్టార్ హోటల్‌కు అనుమతులు మంజూరు చేసి మరో వివాదంలో రోజా ఇరుక్కున్నారట.అన్నింటికంటే మరో వివాదం ఆమెపై ఉందని పొలిటికల్ వర్గాల్లో చర్చసాగుతోందట. తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి.. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్టాలకు చెందిన టూరిజం శాఖకు 300 రూపాయల ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లను.. ప్రతిరోజూ 3వేల500 కేటాయించే వారు. ఎక్కువగా తమిళనాడు, కర్ణాటక భక్తులు వచ్చే వారట. దీంతో ఏపీ టూరిజం అనేక అక్రమాలకు పాల్పడిందని విజిలెన్స్.. రాష్ట ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో బయటపడిందట.దీనిపై అప్రమత్తం అయిన నాటి పాలక మండలి వాటిని పూర్తిగా రద్దు చేసిందట. మరోవైపు.. టూరిజంశాఖకు లీజు బస్సులు నడుస్తున్నాయి. ఇవి చాలా వరకూ ఎక్కడా తిరగడం లేదని సమాచారం. కేవలం తిరుమల టికెట్లు బుక్ చేసి.. బస్సులు తిప్పినట్లు.. దానికోసం అద్దెలు పెద్ద ఎత్తున చెల్లించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయట. మాజీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న ధనుంజయ్‌రెడ్డి బావమరిది గిరిధర్ రెడ్డి..తిరుపతి జిల్లా టూరిజం శాఖ అధికారిగా ఉంటూ.. అనేక దందాలు సాగించారనే ఆరోపణలూ ఉన్నాయి.ఆర్టీసీ డిపో మేనేజర్ అయిన సదరు ఉద్యోగిని డిప్యూటేషన్‌పై టూరిజంశాఖ తీసుకువచ్చారట. ఆయనతో పాటు ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల రీజియన్ అదికారిగా.. పుంగనూరు నియోజకవర్గానికి చెందిన ఓఖఆను నియమించటంతో.. ఇద్దరూ అడ్డగోలుగా దందాలు చేశారని అనేక ఫిర్యాదులు ఉన్నాయట. తిరుమల శ్రీవారి దర్శనం ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు బుక్ చేసుకున్న వారితో పాటు రాయచోటికి కూడా టూరిజం బస్సులు నడిపినట్లు లెక్కలు చూపించారట. దీంతో ఎన్నడూ లేని విధంగా కొత్త విషయాలు బయటకు రావటంతో.. సొంత పార్టీలో నాడు చర్చలు సాగాయనే టాక్ నడిచినట్లు తెలుస్తోంది. దీపం ఉండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే విధంగా వీరంతా వ్యవహరించనట్లు ఆధారాలతో సహా బయటకు రావటంతో.. రోజా మరిన్ని చిక్కుల్లో పడ్డారట.టూరిజం శాఖ నుంచి ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు.. మొదటినుంచి స్కామ్‌లా మారాయనే ఆరోపణలు ఉన్నాయట. చివరికి ఆర్టీసీ ని కూడా ఇందులో భాగం చేశారనే అపవాదు ఉందట. రాష్టంలోని వివిధ ప్రాంతాల నుంచి టికెట్లు బుక్ చేసుకున్న రికార్డులు క్రియేట్ చేసి.. అప్‌అండ్ డౌన్ ఛార్జీలతో పాటు శ్రీవారి దర్శనం టికెట్‌ను ఇందులో కలిపారట. ఈ విధంగా టికెట్లు బుక్ చేసుకున్న వారు చాలామందీ.. స్వామి వారి దర్శనానికి మాత్రమే వచ్చి బస్సుల్లో మాత్రం ప్రయాణం చేసేవారు కాదట.ఈ టికెట్లను టూరిజం సిబ్బంది.. అయా బస్సు డ్రైవర్ కండక్టర్లతో ముందుగానే అందించి.. పాత టిక్కెట్ల రసీదులతో సొమ్ములు దోచుకున్నారనే వార్తలు కూడా గుప్పుమంటున్నాయి. ఈ విధంగా ఖీఅ ఆదాయానికీ.. గండికొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయట. అదే విధంగా అద్దె బస్సులు నడిపినట్లు రికార్డులు చూపించి..డబ్బులు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా చెన్నై, హైదరాబాద్‌తో పాటు తిరుపతిలో ప్రత్యేకంగా కౌంటర్లు పెట్టి ఈ వ్యవహారం నడిపినట్లు విజిలెన్స్ విచారణలో బయటపడటంతో ప్రభుత్వ పెద్దలే నాడు కంగుతిన్నారనే వార్తలు వినిపించాయి. శిల్పారామంలో అక్రమదందాలు, టూరిజం హోటల్స్, బార్లులో అడ్డగోలు వ్యవహారాలు నడిచినా.. ఏ రోజూ తన శాఖలపై నాటి మంత్రి రోజా.. రివ్యూ చేసిన దాఖలాలు కూడా లేవనే టాక్ నడుస్తోంది. దీంతో ఇష్టారాజ్యంగా సిబ్బంది. దందాలు నడిపిన పరిస్థితి ఏర్పడిందని తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు. ఏపీ టూరిజం శాఖ ఎఫెక్ట్.. మిగతా రాష్టాల భక్తులకు శాపంలా మారిందట. మిగతా రాష్టాలకు చెందిన భక్తులకు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.మరోవైపు.. తిరుమల శ్రీవారి పాదాలచెంత గతంలో కిరణ్ కూమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేవలోక్ ప్రాజెక్టుకు.. తిరుమల కొండల కింద జూపార్క్ కోసం అలిపిరికి మధ్యలో 22 ఎకరాలు కేటాయించారు. అయినా ప్రాజెక్టు నిర్వహణ ప్రారంభం కాలేదు. అప్పట్లో కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జూపార్క్ సమీపంలో శంకుస్థాపన కూడా చేశారట. ఐతే.. ఈ ప్రాంతంలో విలువైన ఎర్రచందనం చెట్లు నరికివేశారట. దేవలోక్ రాలేదు..స్టేడియం కట్టింది లేదు. తర్వాత ఆ భూముల్లోని ఏడు ఎకరాలను ఏకంగా ముంతాజ్ పేరుతో హోటల్ నిర్మించడానికి అనుమతులు ఇచ్చారట. దీంతో వివాదం కాస్తా ముదిరి పాకాన పడిందనేది రాజకీయవర్గాల మాట.

# తిరుమలలో 44 మంది అన్యమతస్తులు

నెల్లూరు, నవంబర్ 21 తిరుమల తిరుపతి దేవస్థానం ఈ మధ్య తీసుకున్న కీలక నిర్ణయాలలో అన్యమతస్తుల తొలగింపు ఒకటి. తిరుమలలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న అన్యమతస్తులను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టనుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్టు తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వానికి ఓ సూచన చేసి అలాంటి వారిని గుర్తించి కీలక నిర్ణయం తీసుకోనుంది. తిరుమలలో పని చేస్తున్న అన్యమతస్తులను వేర్వేరు శాఖలకు పంపించడమా లేకుండా వారికి వీఆర్ఎస్ ఇవ్వడమా అనేది ప్రభుత్వం నిర్ణయించనుంది. తిరుమలలో హిందువులు మాత్రమే పనిచేయాలనే డిమాండ్ ఇప్పటిది కాదు. ఎప్పటి నుంచో ఈ నినాదం వినిపిస్తూనే ఉంది. కానీ ఇంత వరకు ఏ ప్రభుత్వం, ఏ టీటీడీ పాలక మండలి కూడా సీరియస్‌గా దీనిపై దృష్టి పెట్టలేదు. కానీ రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో సీరియస్‌గానే ఉన్నట్టు కనిపిస్తోంది. అందులో భాగంగానే టీటీడీ ఎంపిక జరిగిందని అంటున్నారు. టీటీడీ ఛైర్మన్‌గా ఎంపికైన బీఆర్‌నాయుడు తొలి మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో ఒకటి అన్యమతస్తుల తొలగింపు. దీంతో అసలు తిరుమల వ్యాప్తంగా ఈ అన్యమతస్తులు ఎంత మంది ఉన్నారు. వారు ఎక్కడెక్కడ పని చేస్తున్నారనే చర్చ నడుస్తోంది. అన్యమతస్తులను తొలగించాలన్న నిర్ణయం ఇప్పుడు కొత్తగా తీసుకున్నది మాత్రం కాదు. 2007లోనే హిందువులు కాని వారిని తిరుమలకు సంబంధించిన ఉద్యోగులుగా నియమించకూడదని ఉత్తర్వులు వచ్చాయి. కొత్త నియామకం అయ్యే వారి మత విశ్వాసాలపై ఎంక్వయిరీ చేసి ఉద్యోగాల్లో చేర్చుకోవాలని కూడా అందులో ఉంది. టీటీడీలో భారీ స్థాయిలో అన్యమతస్తులు లేరని అంటున్నారు. తిరుమలలో దాదాపు 7,000 మంది వరకు శాశ్వత ఉద్యోగులు ఉంటే... 14,000 మంది కాంట్రాక్ట్ సిబ్బంది ఉంటారు. వీరిలో కేవలం 40 నుంచి 50 మంది వరకు మాత్రమే హిందూయేతరులు ఇంటారని చెబుతున్నారు. వీళ్లు అసలు తిరుమల పరిసరాల్లో పని చేయరని తిరుమల ఆలయ ప్రాంగణానికి వెలుపల ఆసుపత్రులు, బడుల్లో పని చేస్తూ ఉంటారట. 1989 అక్టోబర్ 24 నుంచి



వచ్చిన టీటీడీ సర్వీస్ రూల్స్‌లో హిందూయేతరులను చేర్చుకోవద్దని 2007లో తీర్మానించారు. అప్పటి నుంచి అన్యమతస్తులను చేర్చుకోవడం తగ్గిపోయింది. అప్పటి వరకు నియమితులైన వాళ్లు ఇంకా కొనసాగుతున్నారు. వారిలో చాలా మంది పదవీ విరమణ తీసుకున్నారు. 2017లో నాటి ఓ అధికారిని చర్చిలోకి వెళ్లడం వివాదంగా మారింది. ఆమెపై హిందూ సంఘాలు ఫిర్యాదు చేశాయి. హిందూ సంఘాల ఒత్తిడితో గతంలోనే టీటీడీ ఓ కీలక ప్రకటన చేసింది. తిరుమలలో కేవలం 44 మంది మాత్రమే అన్యమతస్తులు ఉన్నారని వారిలో 39 మంది 2007 కంటే ముందే రిక్రూట్ అయ్యారని పేర్కొంది. వీరిలో ఎక్కువ మంది కారుణ్యనియామకాల కింద రిక్రూట్ అయిన వాళ్లుగా చెప్పుకొచ్చింది. డోర్ టు డోర్ సర్వే చేసి తేల్చిన లెక్క ఇదని టీటీడీ వెల్లడించారు. 44 మంది హిందూయేతర ఉద్యోగులకు నోటీసులు జారీ చేసింది టీటీడీ. వీరంతా డ్రైవర్లు, అటెండర్లు, నర్సులు, పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్నారు. నోటీసులపై వాళ్లంతా హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం వారికి టీటీడీ ఇచ్చిన నోటీసులపై ఫిబ్రవరి 2018లో స్టే ఇచ్చింది. ఈ తీర్పుతో మతం ఆధారిత నియామకాలు చెల్లుబాటు అవుతాయా కాదా అనే చర్చ మొదలైంది. ఇంతలో ప్రభుత్వం మారిపోయింది. 2019లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. జగన్ అధికారంలోకి వచ్చిన 2 నెలలకే హిందూయేతర టీటీడీ ఉద్యోగులను తొలగిస్తామని అప్పటి ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. తర్వాత అది అమలుకు నోచుకోలేదు. తర్వాత ఇదే విషయంపై వైసీపీ ప్రభుత్వాన్ని, అప్పటి టీటీడీ ఛైర్మన్‌లను బీజేపీ, హిందూ సంఘాలు టార్గెట్ చేశాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం రావడంతో కొత్త బోర్డు ఏర్పాటుతో అన్యమతస్తులను తొలగించాలని నిర్ణయించారు. కోర్టు తీర్పు అమలులో ఉండగా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు. ఈ విషయంలో ఎలాంటి పరిణామాలు జరగబోతున్నాయో అన్న ఆసక్తి నెలకొంది.

## రేణిగుంట విమానాశ్రయంలో జారీ చేసే శ్రీవాణి టికెట్ల సంఖ్య పెంపు

తిరుమల, నవంబరు 21,రేణిగుంట విమానాశ్రయంలో ప్రతిరోజూ జారీ చేస్తున్న శ్రీవాణి దర్శన టికెట్ల సంఖ్యను టీటీడీ 100 నుండి 200 కు పెంచింది.ఈ మేరకు విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కౌంటర్‌లో భక్తులు టికెట్లను బుక్ చేసుకోవచ్చు. బోర్డింగ్ పాస్ ద్వారా తిరుపతి ఎయిర్‌పోర్ట్ కౌంటర్‌లో మాత్రమే ఈ ఆఫ్‌లైన్ టికెట్లు జారీ చేస్తారు.అలాగే తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం వెనుక వైపు ఉన్న శ్రీవాణి టికెట్ కౌంటర్ లో ఆఫ్ లైన్ లో జారీ చేస్తున్న టికెట్ల సంఖ్యను 900 నుండి 800 కు తగ్గించడం జరిగింది. మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన ఈ టికెట్లను జారీ చేస్తారు.కాగా ఈ విధానం రేపటి నుండి అమలులోకి రానుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించవలసిందిగా కోరడమైనది.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అపేందుకు కృషి

అమరావతి,విశాఖ ఉక్కుపై మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో మాట్లాడారు. వైసీపీ హయాంలోనూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదన వచ్చింది ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మికులు ఆందోళనలు చేశారు. గత ప్రభుత్వం ప్రైవేటీకరణను ఆపేందుకు చర్యలు తీసుకోలేదు స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని కేంద్రాన్ని సీఎం చంద్రబాబు కోరారు. కేంద్ర మంత్రి వచ్చి కార్మికులతో చర్చించి ప్రైవేటీకరణ లేదని చెప్పారు సెయిల్ లో కలిపి ప్రత్యేకంగా గనులు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు. విశాఖ ఉక్కును లాభాల బాట పట్టించేందుకు ఎన్డీఏ సర్కారు చర్యలు చేపడుతుందని మంత్రి అన్నారు.

## కడప జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి

**ఆకాంక్ష జిల్లాల ఆశయసాధన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

బద్వేలు, ఆకాంక్ష జిల్లాల (ఆస్పిరేషన్ డిస్ట్రిక్ట్స్) ఆశయాలకు అనుగుణంగా... అధికారులు జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.కలెక్టరేట్ బోర్డు రూమ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన "ఆకాంక్ష జిల్లాల ఆశయసాధనలో భాగంగా జిల్లాలో కార్యాచరణ, ప్రగతి"పై సంబందిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష చేశారు.ఈ సందర్బంగా.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని(అభివృద్ధి)... ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరానికి ఒకసారి.. 6 అంశాలకు సంబంధించి.. కీ పారామీటర్ ఇండికేట్ (కెపిఐ) పాయింట్ల ఆధారంగా.. ప్రగతిని లెక్కించడం జరుగుతుందన్నారు. అందులో.. ముఖ్యంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ – నైపుణ్యాభివృద్ధి, గృహనిర్మాణం, వ్యవసాయం, పశుపోషణ, మౌలిక సదుపాయాలు ...మొదలైన శాఖల్లో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం.. సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సంతృప్త స్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు సాధించిన ప్రగతి ఆధారంగా.. ప్రోత్సాహకాలను కూడా భారీ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆ మేరకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.అన్ని శాఖల పరిధిలో కొరత ఉన్న సౌకర్యాలు, సదుపాయాలు, అవసరాలను ఎప్పటికప్పుడు సంపూర్తి చేయాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఇన్నోవేటీవ్ గా ఆలోచించాలన్నారు. అందుకు సంబందించి రోజువారీ డేటా ఎంట్రీలో ఎక్కడా గ్యాప్ లేకుండా.. ఎప్పటికప్పుడు డేటాను ఫుల్ ఫిల్ చేయాలన్నారు. వినూత్నమైన ఆలోచనలకు నిర్మాణ రూపం ఇచ్చేందుకు ప్రతి శాఖ సంసిద్ధం అవ్వాలని.. జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నాగరాజు, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్,ఐసిడిఎస్ అధికారిని శ్రీలక్ష్మి, సీపీఓ వెంకటరావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజరు జనార్ధన్, ఏపీఎంఐపి పీడీ వెంకటేశ్వర రెడ్డి,తదితర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.

## మొదటి రోజు నుంచే... ఎన్నికలకు

ఒంగోలు, నవంబర్ 21 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఎన్నికల్లో గెలవడం కాదు.. గెలిచిన నాటి నుంచి వచ్చే ఎన్నికలపైనే దృష్టి పెట్టారు. పార్టీని ప్రతి నియోజకవర్గంలో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. మిత్రపక్షాలకు కేటాయించిన నియోజకవర్గాల్లోనూ టీడీపీ బలపడే విధంగా అన్ని రకాలుగా చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశముంది. నియోజకవర్గాల పునర్విభజన జరగడంతో 225 నియోజకవర్గాలుగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అవతరించనుంది. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాల సంఖ్య కంటే అదనంగా మరో యాభై శాసనసభ నియోజకవర్గాలు పెరిగే అవకాశాలున్నాయి... దీంతో అన్ని నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయాలని ఆయన డిసైడ్ అయ్యారు. తమ పార్టీని క్షేత్రస్థాయిలో 175 నియోజకవర్గాల్లో బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు ఆయన ఇప్పటి నుంచే ప్రారంభించారు. మొన్నటి ఎన్నికల్లో టిక్కెట్ దక్కని వారికి కూడా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు కేటాయించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. త్యాగాలు చేసి పార్టీ కోసం సహకరించిన వారిని పార్టీ వదులుకోదని బలమైన సంకేతాలను చంద్రబాబు ఇస్తున్నారు. అదే సమయంలో సీనియర్ నేతలకు చెక్ పెట్టి కొత్త రక్తానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. సీనియర్లను పార్టీ బలోపేతం కోసం ఉపయోగించుకోవాలని, పార్టీ సేవలకు వారు ఉపయోగపడతారని భావిస్తున్నారు. అయితే అదే సమయంలో చంద్రబాబు నేతలకు, క్యాడర్ కు కూడా ఇప్పటి నుంచే స్పష్టత ఇచ్చే పనిని చేపట్టారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా మూడు పార్టీలు కలసి పోటీ చేస్తాయని పదే పదే చెబుతున్నారు. అంటే జమిలి ఎన్నికలు జరిగినా, 2029 లో సాధారణ ఎన్నికలు జరిగినా.. టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేస్తాయని ఆయన చెబుతూ వస్తున్నారు. అంటే ఎవరేమనుకున్నా సరే తాను మాత్రం పొత్తులతోనే ముందుకు వెళతానని ఆయన తెగేసి చెబుతున్నారు. కూటమితోనే ఎన్నికల్లో పోటీ చేయాలన్న చంద్రబాబు నిర్ణయాన్ని నేతలు ఎవరూ వ్యతిరేకించే పరిస్థితి లేకపోయినా కొంత అసంతృప్తి అయితే నేతల్లో ఇప్పటి నుంచే మొదలయింది. గత ఎన్నికల్లో మిత్ర పక్షాలకు కేటాయించిన నియోజకవర్గాలను వాటిని వదులుకునే పరిస్థితి లేదు.. ఉన్న వాటిని వదులుకోకపోగా, కొత్తగా మరికొన్ని స్థానాలను మిత్రపక్షాలను కోరే అవకాశం లేకపోలేదు. చంద్రబాబు కూడా అందుకు తలొగ్గక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. తిరిగి మరోసారి జగన్ అధికారంలోకి రాకుండా నిలువరించాలంటే కూటమితో కలసి వెళ్లడమే మంచిదన్న అభిప్రాయం చంద్రబాబులో ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే ఆయన నేతలు ఎవరు ఉన్నా, వెళ్లిపోయినా పెద్దగా కేర్ చేసే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు. ఆయన ముందు నుంచే మానసికంగా నేతలను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తుంది. మరోసారి తాను అధికారంలోకి వచ్చి వైసీపీని పూర్తిగా రాష్ట్రంలో భూస్థాపితం చేయాలన్న లక్ష్యంతో ఉన్న చంద్రబాబుకు తెలుగు తమ్ముళ్లు ఏమేరకు సహకరిస్తారన్నది చూడాల్సి ఉంది.

## శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల ఫిబ్రవరి నెల కోటా విడుదల

తిరుమల, నవంబరు 21తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా 2025 ఫిబ్రవరి నెల కోటాను గురువారం టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేసింది.మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవల కోటా విడుదల వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన ఫిబ్రవరి నెల కోటాను మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.నవంబరు 23న అంగప్రదక్షిణం టోకెన్లు?. ఫిబ్రవరి నెలకు సంబంధించిన అంగ ప్రదక్షిణం టోకెన్ల కోటాను నవంబరు 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుందిశ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా?.శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన ఫిబ్రవరి నెల ఆన్ లైన్ కోటాను నవంబరు 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది.వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా? వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఫిబ్రవరి నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను నవంబరు 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.నవంబరు 25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలఫిబ్రవరి నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను నవంబరు 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల?తిరుమల, తిరుపతిలలో ఫిబ్రవరి నెల గదుల కోటాను నవంబరు 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

## డ్వాక్రా మహిళలకు డ్రోన్ పైలట్ శిక్షణ

నెల్లూరు, నవంబర్ 21,ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా సంఘాలకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది ప్రభుత్వం. ఈ మధ్య ఏర్పాటు చేసిన డ్రోన్ సదస్సులో హామి ఇచ్చినట్టుగా ప్రతి గ్రామంలో ఎంపిక చేసిన మహిళలను ఇందులో శిక్షణ ఇస్తారు. దీంతో వ్యవసాయ పనుల్లో కూలీల కొరతను అధిగమించడమే కాకుండా, రైతుల డబ్బులు ఆదా చేసేలా యంత్రాగాన్ని సిద్ధం చేస్తోంది. ఈ కాలంలో వ్యవసాయం అంటే చిన్న విషయం కాదు. పంట పండించేందుకు సిద్ధమైనప్పటి నుంచి ఆ పంట ఇంటికి వచ్చే వరకు కూడా ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఖర్చు, కూలీల కొరత, గిట్టుబాటు ధర ఈ మూడే నేటి తరం రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు. వీటి కారణంగానే రైతు వ్యవసాయానికి దూరం అవుతూ వస్తున్నాడు. అందుకే ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ప్రభుత్వం సరికొత్త వ్యూహంతో ముందుకెళ్తోంది కూలీల, ఖర్చులు తగ్గించేందుకు ప్లాన్స్ వేస్తోంది. అందులో భాగంగా ఎరువులు పిచికారీ చేయడం లాంటి పనులు చేసే కూలీలు దొరకడం కష్టం. రోజుల తరబడి చేయించాల్సి ఉంటుంది. ఇలాంటి వాటికే కనిపించకుండానే ఖర్చు ఎక్కువ అవుతుంది. అందులో వీటి వాడకం కూడా మోతాదుకు మించడమో లేకపోతే తగ్గడమో జరుగుతుంది. ఇలాంటి బెడద లేకుండా ఉండేందుకు ప్రభుత్వం డ్రోన్‌లను రంగంలోకి దించుతోంది. ప్రతి గ్రామంలో వ్యవసాయ పనులకు డ్రోన్స్ వినియోగించేలా ప్రయత్నాలు ప్రారంభించిది. ఈ బాధ్యతను డ్వాక్రా సంఘాలకు ఇవ్వబోతోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నమో డ్రోన్ దీదీ కార్యక్రమాన్ని పక్కగా అమలు చేయాలని భావిస్తోంది. దీని కోసం డ్వాక్రా సంఘాల్లోని మహిళలను ఎంపిక చేసి డ్రోన్ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు లబ్దిదారులను ఎంపిక చేయాలని డీఆర్డీఏ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇలా ఎంపికైన వారికి రాయితీపై డ్రోన్లు సరఫరా చేయనుంది.

# పత్రిక స్వేచ్ఛకు పట్టం కట్టాలి

**మానవ హక్కులకు పత్రికా స్వేచ్ఛ చోదక శక్తి**
**కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకట నారాయణమ్మ.**








విభారే న్యూస్. నవంబర్ 21 కర్నూల్ ప్రతినిధి పత్రిక స్వేచ్ఛ శక్తివంతమైన ఆయుధముగా తీర్చిదిద్దినప్పుడే ప్రజాస్వామ్యం పరుడ విళుతుందని కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకటనారాయణమ్మ తెలిపారు. ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని పొదుపు భవనంలో సీనియర్ జర్నలిస్ట్ మిాసాల రామస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన జర్నలిస్టుల కార్తీక భోజన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కర్నూలు డిఆర్ఓ శ్రీ వెంకటనారాయణమ్మ పాల్గొని ప్రసంగించారు అనంతరం జర్నలిస్టులకు డిఆర్ఓ భోజనం వడ్డించారు. జర్నలిస్టులు కలిసి డిఆర్ఓ ను శాలువా కప్పి మెమోటో అందజేశారు. ఈ సందర్భంగా కర్నూలు డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛకు పట్టం కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మానవ హక్కులకు పత్రికా స్వేచ్ఛ చోదక శక్తి అని, పత్రిక స్వేచ్ఛ శక్తివంతమైన ఆయుధముగా తీర్చిదిద్దినప్పుడే ప్రజాస్వామ్యం పరుడ విలుతోందని అన్నారు. మానవ హక్కుల పరిరక్షణకు ప్రధాన ధ్యేయం అని, భావితరాల హక్కులను పరిరక్షించేందుకు పత్రికా స్వేచ్ఛ చోదక శక్తిగా నడుం బిగించేందుకు అందరి తోడ్పాటు అందించాలని కోరారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ప్రసార మాధ్యమాలు 2030 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల తోడుగా నిలవాలన్నారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రత్న ప్రసాద్, డిఆర్ఓ సిసి వెంకటేష్ జర్నలిస్టులు.. భూపాల్ సురేష్, శ్రీను సూర్య, జయబాబు, చెన్నయ్య, రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఓ చేపల వ్యాపారి

అనంతపురం ప్రతినిధి విభారే న్యూస్ నవంబర్ 21 జిల్లా పరిధిలోని కూడేరు మండలం కొర్రకోడు డ్యాం నందు చేపల కాంట్రాక్ట్ వారు స్థానికంగా ఉన్న ప్రాథమిక పాఠశాల ముందు రాత్రి పగలు తేడా లేకుండా తమ వ్యాపార స్వలాభం కోసం చిన్నారులు జీవితాలతో చలగాట మాడుతున్నారని గ్రామస్తులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ కాంట్రాక్ట్ వారు కూడా చాపలు విక్రయాలు గాని చాపలు ప్యాకింగ్ కానీ చేయటం వల్ల గ్రామంలో ఇబ్బందులు ఉండేది కాదన్నారు విద్యను అభ్యసించే స్కూలు ముందు కంటైనర్లు ఆపి ప్యాకింగ్ చేయడం వల్ల వచ్చే దుర్వాసన, మరియు ఐస్ నీరు వల్ల దోమలు విపరీతంగా వస్తున్నాయని అన్నారు ఇదిలాగే కొనసాగితే విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు


## శనివారం అనఘాష్టమి సందర్భంగా దత్తాత్రేయ స్వామికి విశేష పూజలు...



విభారే న్యూస్ నవంబర్ 21 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదా నంద స్వామిజీ దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్యనా రా యణ స్వామి దేవా లయంలో 23-11-2024 అనగా శనివారం విశేషంగా (అమావాస్య ముందు వచ్చే అష్టమి) దత్తునికి, జాతక,వాస్తు దోషాలకు,శత్రు బాధ,నరదృష్టి నివారణకు,కుటుంబ శాంతి అభివృద్ధి కొరకు,అన్ని రకాల రోగ నివారణకు,సర్ప పీడ,దోష నివారణకు అనఘాష్టమి వ్రతం జరుగుతున్నదిఅనఘాష్టమి వ్రతం ప్రధానంగా-1116అనఘాష్టమి వ్రతం సామూహికంగా-200అనఘాష్టమి వ్రతం సంకల్పం-116 దత్తాత్రేయు స్వామికి తైలాభిషేకం-200దత్తహోమం ప్రధానంగా -3500దత్త హోమం సంకల్పం-116సంప్రదించండి:-సురేష్ శర్మ -63610 47578..దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్:8896123777

## నాలుగు జిల్లాల మెకానికల్ ఇంజనీర్ల శిక్షణ కార్యక్రమం..

**-ఈ శిక్షణ కార్యక్రమమునకు కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పైడి చంద్రశేఖర్ ముఖ్య అతిథి..**





విభారే న్యూస్ నవంబర్ 21 కర్నూలు జిల్లా ప్రతినిధి. .గురువారం రోజు ఆర్టీసి శిక్షణా కళాశాలలో కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల మెకానికల్ ఇంచార్జిలకు, ఎలెక్ట్రోపియన్ లకు బ్యాటరి మెయింటనెన్సు పై శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కడప ఎగ్జిక్యూటివ్ డైరక్టరు పైడి చంద్రశేఖర్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు, బ్యాటరీ మెయింటనెన్సు పై మెకానికల్ ఇంచార్జీలు, ఎలెక్ట్రిషియన్ లు శ్రద్ధ వహించాలని,బ్యాటరి దీర్ఘకాలిక మన్నికకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఎక్స్పైడ్ సర్వీసు ఇంజినీర్లు, బ్యాటరి మెయింటనెన్సు పై మెకానికల్ ఇందార్జిలకు, ఎలెక్ట్రిషియన్ లకు శిక్షణ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు, కర్నూలు డిప్యూటి చీఫ్ మెకానికల్ ఇంజినీరు హరిబాబు,కర్నూలు డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజరు శ్రీమతి సుధారాణి,కర్నూలు-2 డిపో మేనేజరు శ్రీ సర్దార్ హుస్సేన్, ప్రిన్సిపాల్ సజీర్ అహమ్మద్,కర్నూలు, నంద్యాల, అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లాల మెకానికల్ ఇందార్జీలు ఎలెక్ట్రిషియన్ లు పాల్గొన్నారు.

# ప్రీమియర్ లీగ్ లో ఎమ్మిగనూరు భాష్యం విద్యార్థుల జయకేతనం..

**- సెంట్రల్ స్థాయి పోటీలకు 5 గురు విద్యార్థులు ఎంపిక..**





విభారే న్యూస్ నవంబర్ 21 ఎమ్మిగనూరు.. పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కర్నూల్లో జరిగిన భాష్యం ప్రీమియరల్ లీగ్ పోటీల్లో జయకేతనం ఎగరవేసి రన్నర్గా నిలిచారు.భాష్యం స్కూల్స్ రాయలసీమ సీఈవో అనిల్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో కర్నూల్ ఇండోర్ స్టేడియం(బిపిఎల్)లో జరిగిన భాష్యం స్కూల్స్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో అండర్-17 విభాగంలో ఎమ్మిగనూరు భాష్యం స్కూల్ విద్యార్థులు సత్తా చాటి రన్నర్గా విజయం సాధించారు.గురువారం ఈ సందర్భంగా స్థానిక భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోను విద్యార్థులు రాణించాలన్నారు.క్రీడలు మానసికంగా,శారీరకంగా ఎదుగుదలకు దోహదపడతాయని చెప్పారు. అండర్-17 విభాగంలో జరిగిన ప్రీవియర్ లీగ్ లో విజయఢంఖా మోగించటంతో పాటు 2025లో జనవరిలో గుంటూరులో జరిగే సెంట్రల్ స్థాయి ప్రీమియర్ లీగ్ పోటీలకు మా స్కూల్ విద్యార్థులు 5 మంది ఎంపిక కావటం చాల సంతోషంగా ఉందని చెప్పారు. ఇటువంటి క్రీడలను నిర్వహించటంతో భాష్యం స్కూల్స్ యాజమాన్యం ముందుంటుందని తెలిపారు. రన్నర్ గా నిలిచిన విద్యార్థులను, సెంట్రల్ స్థాయి పోటీలకు ఎంపికైన ఐదుగురు విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. జనవరిలో జరిగే సెంట్రల్ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, పీఈటీలు,విద్యార్థులు తదితరలు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం వీడండి


**నిరంజన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21-సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం విడాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం పలు సచివాలయల యందు అకస్మిక తనిఖీలు చేశారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని అస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు,నీటిచార్జీలు వసూలుచేయడంలోనిర్లక్ష్యం వహించ రాదని వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలను హెచ్చరించారు. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి పన్నుల వసూలలో పురోగతి సాధించాలని సూచించారు . అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అదార్ అకౌంట్ లింకేజీ త్వరత్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇంటి ఇంటి సర్వే త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలు పూర్తయ్యే విధంగా అందరూ పనిచేయాలని ఆదేశించారు.

## కపిలేశ్వరం నుంచి జనాలగూడెం వరకు తారు రోడ్డు :ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21-శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం విలువైన, సారవంతమైన వ్యవసాయ భూములు, ఇల్లు త్యాగం చేసి సర్వం కోల్పోయి నల్లమల అరణ్యంలో కనీస వసతులకు దూరంగా జీవిస్తున్న అడవి బిడ్డలకు కనీసం రోడ్డు మార్గం ఏర్పాటు చేసి, రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు ప్రసరింప జేసీ చీకట్లో మగ్గుతున్న ఆ గ్రామాలకు బయటి ప్రపంచంతో అనుసంధానం చేసేందుకు, విద్యుత్ సరఫరా కోసం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి శ్రామిస్తున్నారు. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నల్లమల అరణ్యంలో బయటి ప్రపంచానికి దూరంగా బ్రతుకుతున్న బలపాలతిప్ప, జానాలచెంచు గూడెం, సిద్దేశ్వరం, కపిలేశ్వరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా రూ 50 లక్షలు, తారు రోడ్డు నిర్మాణం కోసం రూ. 4.40 కోట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించారు. కపిలేశ్వరం గ్రామం నుంచి సిద్దేశ్వరం, బలపాలతిప్ప, జానాలగూడెం వరకు 7.10 కిలోమీటర్ల దూరం వరకు 7.30 మీటర్ల వెడల్పుతో మెటల్ రోడ్డు, వాటిపై 3.75 మీటర్ల వెడల్పుతో బి టీ (తారు ) రోడ్డు నిర్మాణం కోసం, రోడ్డు ప్రక్కన విద్యుత్ స్థంబాలు, విద్యుత్ దీపాలు వేసేందుకు ఎంపీ బైరెడ్డి శబరి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రధానమంత్రి జనజాతీ ఆదివాసిన్యాయ్ మహా అభియాన్ పథకం ద్వారా, ట్రైబల్ గ్రూప్ ఆధ్వర్యంలో తారు రోడ్డుకు 4.40 కోట్ల రూపాయలు, విద్యుత్ సరఫరాకు 50 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఒ ప్రకటన లో తెలిపారు .



# ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. - జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్.







విభారే న్యూస్ నవంబర్ 21 కర్నూలు జిల్లా ప్రతినిధి..జ్యూవెలరీషాపులు, షాపింగ్ మాల్స్,లాడ్జీల యాజమాన్యాలతో సమీక్షా సమావేశం.సైబర్ నేరంకు గురైతే గంట లోపే డయల్ 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించండి.ప్రపంచంలో డిజిటల్ అరెస్టులు ఎక్కడా లేవు.సైబర్ నేరగాళ్ళు చేసే మోసాలు నమ్మకండి.నేరాల కట్టడికి,నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహాకరించాలి.గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో కర్నూలులోని జ్యూవెలరీషాపులు, షాపింగ్ మాల్స్,లాడ్జీల యాజమాన్యాలతో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ సమావేశం నిర్వహించారు.కర్నూలు పోలీసులు పట్టణంలో ఏవిధంగా పని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.పలు సూచనలు,సలహాలు చేశారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోనే ఇప్పటివరకి 11 కోట్ల వరకు ప్రజలు సైబర్ నేరగాళ్ల బారినపడి మోసపోయారన్నారు. రోజూ రోజూ కూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు.సైబర్ నేరాల బారిన పడి ఎక్కువగా మోసపోతున్నారన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి సమాచారం అందించాలన్నారు. 1930 కి వెంటనే సమాచారం అందిస్తే బాధితులు నష్టపోయిన మొత్తాన్ని సైబర్ నేరగాళ్ల ఖాతాలకు పూర్తిగా వెళ్లకుండా కొంత డబ్బులు అయినా బ్యాంక్ ఖాతాలో ఫ్రీజ్ చేయించి, నష్ట శాతాన్ని బాధితులకు అందజేసే అవకాశం ఉంటుందన్నారు. డిజిటల్ అరెస్టులు ఏమీ లేవని, ఎవరైనా తప్పు చేస్తే పోలీసులు నేరుగా వచ్చి అరెస్టు చేస్తారని, అన్ లైన్ లో డిజిటల్ అరెస్టులు అనేవి ఏమీ లేవని నమ్మ వద్దన్నారు. అవి సైబర్ నేరగాళ్ళ మోసాలన్నారు.ఓటిపిలు, సిమ్ బ్లాక్, ఫ్రెండ్స్, రిక్వెస్ట్ లు, సోషల్ మీడియాలో ఫ్రాడ్స్, కోరియర్ ల పేరుతో,డ్రగ్స్ , గంజాయిల పేరుతో, వాట్సప్ విడియో కాల్స్ స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్,గిఫ్ట్ ల పేరుతో ట్యాక్స్ లు కట్టాలని,ఇన్సాస్టా గ్రాం,, టెలిగ్రాంలలో పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని, డిజిటల్ అరెస్టులతో యు టి ఆర్ ట్రాన్సా క్షన్స్ మోసాలు, అనవసర లింకులు క్లిక్ చేయవద్దని, డ్రగ్స్ కేసులో మీ అబ్బాయి ని కిడ్నాప్ చేస్తున్నామని,లాటరీ తగిలిందని, పలు రకాలుగా అమాయకులైన ప్రజలను, చదువుకున్నవారిని, చదువుకోని వారిని సైబర్ నేర గాళ్ళు సైబర్ నేరాలకు గురిచేస్తున్నారన్నారు. జాగ్రత్తగా ఉండాలన్నారు.సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని నమ్మవద్దని,తెలిసిన బంధువులకు, స్నేహితులకు తెలియజేయాలన్నారు. అవగాహన చేయాలన్నారు. బాధితులు సైబర్ క్రైమ్ పోర్టల్ లో http://www.cybercrime.gov.in/ని ఫిర్యాదు చేయాలన్నారు. షాపింగ్ మాల్స్, జ్యూవెలరీ,లాడ్జీల ముందు మన్నిక కలిగిన సిసి కెమెరాలు స్వచ్ఛంధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాల కట్టడికి,నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహాకరించాలన్నారు. కర్నూలు పట్టణంలో మరిన్ని సిసి కెమెరాలు అమర్చేందుకు మున్సిపల్ శాఖ సహాకారంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.జిల్లాకు త్వరలో 100 ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయన్నారు. కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పూర్తిగా తగ్గుతుందన్నారు.పలు సమస్యల పై ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కి విన్నవించారు.స్పందిస్తూ చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐలు ప్రసాద్,కేశవరెడ్డి,అబ్దుల్ గౌస్,మన్సురుద్దీన్, శివశంకర్,స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావలి, హనుమంతయ్య, జ్యూవెలరీ,షాపింగ్ మాల్స్,లాడ్జీల యాజమాన్యాల వారు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190